నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com



## ఎమ్మెల్యేను కలిసిన డెడ్రా గ్రామస్తులు

నవతెలంగాణ-బజార్‌హత్నూర్

మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన డెడ్రా గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి, గ్రామానికి ప్రధాన రోడ్డు సౌకర్యం గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే గ్రామంలో పర్యటిస్తానని, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు.



## విద్యార్థులకు వస్తువుల పంపిణీ

**తలమడుగు :** మండలంలోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యద శంకర మెమోరియల్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో మంగళవారం విద్యార్థులకు పలు వస్తువులను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు ఉచితంగా డిక్షనరీ, పెన్ను, పెన్సిల్, పరీక్ష ప్యాడ్, బ్యాగ్, కలర్ బాక్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. సుమారు రూ.5లక్షల విలువ గల వివిధ రకాల చదువుకు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేస్తున్నట్టు ఫౌండేషన్ ప్రతినిధి జీవన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నారాయణ, ప్రధానోపాధ్యాయులు వెంకట్రావ్, ఉపాధ్యాయులు వినోద్‌రెడ్డి, నర్సయ్య, సంతోష్, నరేష్, గజేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, స్వప్న, సుమలత, చంద్రమ్మ, రవీందర్, రవీందర్‌కుమార్, మురళీధర్, శ్రీకాంత్, రాకేష్ పాల్గొన్నారు.




# ప్రభుత్వ వైద్యం..అందని దైన్యం..!

- వైద్యులు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనం
- వేధిస్తున్న మందుల కొరత
- ప్రయివేటును ఆశ్రయిస్తున్న రోగులు

ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఓ వైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యులుండారు..మందులు సరఫరా కాక మెరుగైన వైద్యం అందడం లేదనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అందుకు నిదర్శనమే మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రి. ఈ ఆస్పత్రిలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉన్నప్పటికీ కేవలం ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్నారు. మండల కేంద్రంతో పాటు చుట్ట పక్కల తండాల నుంచి కూడా గిరిజనులు పెద్ద సంఖ్యలో పీహెచ్‌సీ వస్తుంటారు. ఇక్కడ వారికి వైద్యులు, మందులు అందుబాటులో లేక ప్రయివేట్ వైద్యులను ఆశ్రయించాల్సి వస్తోంది.

నవతెలంగాణ-కెరమెరి

ఓ వైపు ప్రభుత్వం, మరో వైపు జిల్లా వైద్యాధికారులు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తనిఖీ సందర్భాల్లో చెబుతున్నా క్షేత్ర స్థాయిలో వైద్యం అందక పేద ప్రజలు ప్రయివేటుకు వెళ్లక తప్పడం లేదు. ఏ ఎమర్జెన్సీ వచ్చినా వైద్యులు అందుబాటులో లేక ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేయడం పరిపాటిగా మారింది. క్షతగాత్రులతో పాటు ప్రసవ సమయంలో ఇబ్బందులు తలెత్తితే ఆసిఫాబాద్, ఉట్నూర్, ఆదిలాబాద్ ప్రాంతాలకు తరలించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పీహెచ్‌సీలో ఒక్క డాక్టర్ కూడా లేకపోవడంతో జిల్లా అధికారుల చొరవతో సర్దుబాటు చేశారు. ఆ వైద్యుడు సైతం ఉన్నత చదువులకు సన్నద్ధమవుతూ ఈ ఆస్పత్రి బాధ్యతలు చూస్తున్నాడు. ఈ క్రమంలో వారానికే మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారు. అంతే కాకుండా సాధారణ బదిలీల్లో వరంగల్ నుంచి వైద్యుడు వచ్చినా ఆయన ఇంకా రిపోర్టు చేయలేదు. ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేని కారణంగా మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందడం లేదు. వైద్యుల పోస్టుల భర్తీ, సౌకర్యాల కల్పన కోసం స్థానికులు పలుమార్లు విన్నవించినా పట్టించుకునే వారు లేకపోవడం ఇక్కడి ప్రాంత పేద ప్రజలకు శాపంగా మారింది.

**వేధిస్తున్న మందుల కొరత**

ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయనే భరోసాతో పేద ప్రజలు వస్తున్నా వారికి నిరాశ తప్పడం లేదు. ప్రభుత్వమే పూర్తి స్థాయిలో మందులు సరఫరా చేయడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. పారాసిటమల్, బి కాంప్లెక్స్, అమోక్సిలీన్(625) తదితర మందులున్నాయి. డైక్లో పినాక్, సిట్రిజన్, బి12 ఇంజెక్షన్, రాంటాక్ గోళీలు అందుబాటులో లేవు. 3 నెలలుగా మందుల సరఫరా లేకపోవడంతో రోగులకు చిట్టిల్లో రాసిస్తూ బయట మెడికల్ నుండి తెచ్చుకోవాలని సిబ్బంది సూచిస్తున్నారు. చిన్నారులకు జలుబుకు ఇచ్చే సిరప్‌తో పాటు పలు మందులు ఆస్పత్రిలో అందుబాటులో లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**కింది స్థాయి సిబ్బందితో వైద్యం**

ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వైద్యుడు వారానికి మూడు రోజులు విధులకు హాజరువుతుండడంతో కింది స్థాయి సిబ్బది ఓపీ సేవలు అందిస్తున్నారు. సాధారణ జబ్బులకు మాత్రమే చికిత్స అందించే సిబ్బంది అన్ని రకాల ఓపీ సేవలు చూడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు వైద్యులతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని మండల వాసులు కోరుతున్నారు.



**ఇద్దరు వైద్యులను నియమించాలి : గిత్తె తిరుపతి, వ్యాపారి, కెరమెరి**

ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలగాలంటే ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీర్చాలి. ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందే స్థోమత లేనటువంటి వారికి ప్రభుత్వ వైద్య సేవలు ఎంతో ఉపయోగపడతాయి. గతంలో ఇద్దరు వైద్యులు ఉండేవారు. ప్రస్తుతం ఒక్కరే ఉండడంతో వైద్య సేవలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి రెగ్యులర్ వైద్యులను నియమించాలి.



**పేదలకు వైద్యం అందేలా చూడాలి : పెందూర్ ఆనంద్‌రావు, సాకద గ్రామస్తుడు**

మండలంలో సుమారు 50 గ్రామాలున్నాయి. ఆదివాసీ గిరిజనులతో పాటు ఇతర పేద వర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యంపై ఆధారపడుతున్నారు. ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో మందులు ఉండడం లేదు. దీంతో మెడికల్‌లో కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అన్ని రకాల మందులు ప్రభుత్వాస్పత్రుల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది



పీహెచ్‌సీ, బయటకు రాసిచ్చిన మందుల చీటీ(ఇన్‌సెట్‌లో)

## చిన్నబెల్లాల్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్



నవతెలంగాణ-కడెం

మండలంలోని చిన్న బెల్లాల్‌లో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించి అనుమతి పత్రాలు లేని 90 ద్విచక్రవాహనాలు, 2 కార్లు, 3 ఆటోలు, ఒక ఐచెర్, ఒక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్ సీఐ సైదారావు మాట్లాడుతూ రాత్రి 10 దాటిన తర్వాత యువకులు రోడ్లపై తిరగవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు యువకులు దూరంగా ఉండాలన్నారు. యువకులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో వాటిని సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటివల్ల దొంగతనాలు, నేరాలు జరగకుండా ఉంటుందని సూచించరాఉ. వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. మైనర్లకు బైకులు ఇవ్వరాదని, అలా ఎవరైన ఇస్తే యజమానిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ మోసాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఎం.కృష్ణసాగర్‌రెడ్డి, పెంబి ఎస్ఐ ఆర్.శంకర్, ఏఎస్సైలు భీంరావు, దేవు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి



నవతెలంగాణ-ముథోల్

పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బాసర మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ.5లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాసర ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ భరోసా ఇస్తోందన్నారు. అనంతరం అక్కడే మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యా, వైద్యం, ఇరిగేషన్, డ్రైనేజీ, సాగు, తాగునీరు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

## సేవా కార్యక్రమాలు అభినందనీయం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యువ నాయకుడు మాజీ మున్సిపల్ చైర్మన్ గజేంద్ర నాయుడు భౌతికంగా లేకపోయినా తన ఆశయాలను సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని, తన జ్ఞాపకార్థం ప్రతి ఏటా గణేష్ నాయుడు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని రవీంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన గజేంద్ర నాయుడు స్మారక జన్మదిన వేడుకలలో జోగు ప్రేమేందర్ పాల్గొన్నారు. ముందుగా చిత్రపటం వద్ద పూల పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించి రక్త దాతలను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గజేంద్ర నాయుడు మన మధ్య లేకపోయినా తాను చేసిన సేవ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని నేటికీ కొనసాగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ యువత అన్నివేళలా ముందుండాలని కోరారు. కార్యక్రమంలో గణేష్ నాయుడు, ప్రవీణ్ నాయుడు, నాలం సందీప్, సాయి బాక్సార్, మహేష్ పాల్గొన్నారు.

## ఎనిమల్ కేర్ సెంటర్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

వీధి కుక్కల బెడదను తొలగించేందుకు తగు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. బంగారిగూడలోని యనిమల్ కేర్ సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వీధి కుక్కల బర్త్ కంట్రోల్ రేట్‌ను తగ్గించేందుకు చేపట్టవలసిన కార్యాచరణపై చర్చించారు. శునకలకు సంబంధించిన ఫ్యామిలి నియంత్రన ఆపరేషన్‌లను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం యనిమల్ కేర్ సెంటర్‌లోని సౌకర్యాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ కమర్ హైమద్, ఎస్సై నరేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-బేల

బీఆర్ఎస్ తాజా మాజీ వైస్ ఎంపీపీ బండి సుజాత సుదర్శన్‌తో పాటు మసాలా-బి, ఏకోరి, హేటి, భాది, తెలంగ్‌రావ్ గూడ, తలయిగూడ, మోహన్‌రావ్‌గూడ, పాలయితండా గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు ఎంపీటీసీగా గెలిచి ప్రజల సమస్యలపై పోరాడుతున్న మంచి మనిషి సుదర్శన్‌ను తానే వ్యక్తిగతంగా కాంగ్రెస్ పార్టీలో చేరాలని కోరానన్నారు. అతనికి దక్కాల్సిన పదవులు రాకుండా బీఆర్ఎస్ నాయకులు స్వార్థపూరితంగా వ్యవహరించారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో అతనికి కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మసాల-బి గ్రామంలో నెలకొన్న డబుల్ బెడ్‌రూమ్ సమస్యను ఇన్‌చార్జి మినిస్టర్ సీతక్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారమయ్యేలా కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ అన్ని కాంగ్రెస్ గెలిచేలా మండల కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫైజల్లాఖాన్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండావార్, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్ వాంఖడే, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, మినక సుధాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ నగేష్‌రెడ్డి, గవండే ఘనశ్యామ్, శంకర్ భోక్రే పాల్గొన్నారు.

## మార్పు రాకపోతే కేసులు నమోదు చేస్తాం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు రాకపోతే కేసులు నమోదు చేస్తామని ఉట్నూర్ సిఐ మొగిలి అన్నారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్‌లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వారికి గతంలో చేసిన నేరాలను గుర్తు చేశారు. ఇక మీదట శాంతి భద్రతలకు భంగం కలిగించినా, నేరాలు చేసిన రౌడీ షీట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై దుబ్బాక సునీల్ ఉన్నారు.

## రిమ్స్‌లో వైద్య పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సాధారణ బదిలీల్లో భాగంగా రిమ్స్ ఆస్పత్రి నుంచి ఇతర ప్రాంతాలకు వైద్యులు ఇటీవల బదిలీపై వెళ్లారు. దీంతో ఇక్కడ ఇబ్బందులు తలెత్తకుండా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్య పోస్టులను భర్తీ చేసేందుకు వారం రోజుల కిందట నోటిఫికేషన్ విడుదల చేశారు. మంగళవారం రిమ్స్‌లో వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్, సూపర్ స్పెషాలిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సీఎంవో పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వైద్యులు పెద్ద ఎత్తున హాజరై వారి సర్టిఫికెట్లను అందించారు. డాక్టర్‌ల ప్రత్యేక టీం వైద్యుల సర్టిఫికెట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా రిమ్స్ నుంచి తొమ్మిది మంది వైద్యులు బదిలీ కాగా వారి స్థానంలో ఇద్దరు వచ్చారన్నారు. ఖాళీ పోస్టుల భర్తీకి వారం రోజు క్రితం నోటిఫికేషన ఇవ్వడం జరిగిందన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయి వైద్య సేవలను అందిస్తామన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగగా మొత్తం 32 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిని మెరిట్ ప్రకారం ఎంపిక చేసి కలెక్టర్ ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ ప్రతిపాదికన వారంలో భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బాలుడికి కృతిమ కాలు అమర్చిన చిద్రాల ట్రస్ట్



**దస్తురాబాద్ :** మండల కేంద్రంలోని సిందం నాగచైతన్యకు చిద్రాల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృత్రిమ కాలు అమర్చారు. ఆరు నెలల క్రితం విద్యుత్ షాక్ తగిలి బాలుడి కాలు పూర్తిగా పాడైపోయింది. గతంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ వెళ్తున్న క్రమంలో తన వాహనాన్ని ఆపి ఆటోలో ఉన్న బాబును పరామర్శించి ప్రమాదానికి గల వివరాలను అడిగి తెలుసుకొని కృత్రిమ కాలు అమరుస్తానని మాటిచ్చారు. ఎమ్మెల్యే చిద్రాల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అనిల్ చిద్రాలను సంప్రదించి ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం నాగచైతన్యకు ట్రస్ట్ సహకారంతో భద్రాద్రి కొత్తగూడెంలో ఆ బాబుకు కృత్రిమ కాలు అమర్చి మాటను నెలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా నాగచైతన్య కుటుంబీకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించిన ట్రిపుల్ ఐటీ కార్మికులు



నవతెలంగాణ-భైంసా

రోజుకు 480 రూపాయలు ఇచ్చే వేతనాన్ని 270 రూపాయలు ఇస్తూ తమను వెట్టి చాకిరి చేయిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్‌కు బాసర ట్రిపుల్ ఐటీ కార్మికులు విన్నవించారు. బాసరలో కార్యక్రమం ముగించుకొని వస్తున్న ఎమ్మెల్యేకు ట్రిపుల్ ఐటీ ప్రాంగణం వద్ద కార్మికులు కలిసి ఆవేదన వెళ్లగక్కారు. సంవత్సరాల తరబడి కొందరికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం లేదన్నారు. 180 మంది కార్మికులు ఉండాల్సి ఉండగా 120 మందితో పనులు చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం, బెదిరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. నెలలో కేవలం 22 రోజులు పని చేస్తే తమకు 5000 రూపాయలు మాత్రమే వస్తున్నాయని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. వైస్ ఛాన్సలర్ రాగానే సమస్యను దృష్టికి తీసుకొస్తానని, కార్మికులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సదరు కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాల్సిందిగా కార్మికులు కోరారు.

## పథకాల కోసం దళారులకు డబ్బులు ఇవ్వొద్దు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు దళారులకు డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆదిలాబాద్ అర్బన్ 58, మావల మండలంలోని 17 మంది లబ్ధిదారులకు మంజూరైన షాదిముబాకర్, కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మెన్ జోగు ప్రేమేందర్‌తో కలిసి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందడం ప్రజల హక్కు అని తెలిపారు. పెండ్లి అయిన వారం పది రోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేసేలా చూడాలని అసెంబ్లీలో చెప్పానని తెలిపారు. పెండ్లి అయి ఆరు నెలలు, సంవత్సరం తరువాత చెక్కులు వస్తే అప్పటికే చేసిన అప్పులకు వడ్డీ కట్టలేక పేదింటి ఆడ పిల్ల తల్లిదండ్రులు పడే కష్టం వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వాలు ఏవైన అంతిమంగా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాయన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ రాణించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, అర్బన్ డిప్యూటి తహసీల్దార్ విజయ్‌కాంత్, మావల డిప్యూటి తహసీల్దార్ అరుణ, ఆర్ఐలు అశోక్, యజ్వేందర్, అమృత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఐదు రోజుల్లో 2186 మంది వెరిఫికేషన్ పూర్తి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డీఈఈ సెట్‌లో అర్హత సాధించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు 2024-26 విద్యా సంవత్సరంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో చేరేందుకు చేపట్టిన ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ ముగిసింది. పట్టణంలోని డైట్ కళాశాలలో ఈ కౌన్సెలింగ్ ప్రక్రియను ఐదు రోజుల పాటు ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగించారు. ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించారు. ర్యాంకుల ఆధారంగా అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం రాగా సిబ్బంది వారి పత్రాలను పరిశీలించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ ప్రక్రియలో మొత్తం 2697 అభ్యర్థులకు 2186 అభ్యర్థులు వెరిఫికేషన్ చేయించుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కిరణ్‌కుమార్, డైట్ సిబ్బంది ఉన్నారు.

**నేడు హాజరుకానివారికి అవకాశం**

ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆగస్ట్ 1 నుండి 6వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం ఆదిలాబాద్ డైట్ కళాశాలలో వెరిఫికేషన్ ప్రక్రియ జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్. డా.రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐదు రోజులలో 511మంది వెరిఫికేషన్‌కు హాజరు కాలేదని పేర్కొన్నారు. వీరికోసం ఆగస్టు 7న మంగళవారం వెరిఫికేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా నుండి వెరిఫికేషన్‌కు హాజరు కానీ వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో సూచించారు.

## ఓటు హక్కుపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-భైంసా

ఓటు హక్కుపై ప్రతి ఒక్కరికి చిన్ననాటి నుండి అవగాహన ఉండాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచించారు. మంగళవారం వేదం తపోవన్ పాఠశాలలో నమూనా పోలింగ్ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల తీరును పాఠశాల యాజమాన్యం వివరిస్తూ మాక్ పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం శుభ పరిణామమని తెలిపారు. కార్యక్రమంలో వేదం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాము, నాయకులు వెంగల్‌రావు, రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | 07 ఆగస్టు, 2024 | www.navatelangana.com

## ఘనంగా గద్దర్ వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-ఉట్నూర్



ప్రజాయుద్ధ నౌక గద్దర్ మొదటి వర్ధంతి వేడుకలను మంగళవారం ఉట్నూర్ అంబేద్కర్ చౌక్ వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత, గిరిజన నాయకులు సుభాష్ మాట్లాడుతూ గద్దర్ పాడిన పాటలు యావత్ ప్రపంచం గుర్తు చేసుకుంటుందన్నారు. తెలంగాణ విభజన సమయంలో పాడిన పాటలు ఇప్పటికీ వింటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞశీల్, రమేష్, విజయ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-కుభీర్



మండలంలోని పార్డి(బి) గ్రామపంచాయతీ కార్యదర్శి కమల్ సింగ్ బదిలీపై బెల్గం గ్రామపంచాయతీకి వెళ్లడంతో మంగళవారం పార్డి(బి) గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ తూము పుష్పలత రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తూము పుష్పలత రాజేశ్వర్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శంకర్, గణేష్, నారాయణ, శేఖర్, తుకారాం, గ్రామస్తులు నారాయణ, శివలింగం సంతోష్, గ్రామ యువకులు ఉన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి

● ఆదిలాబాద్ అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు




నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని జిల్లా అదనపు ఎస్పీ బి.సురేందర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సిబ్బందికి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్స్, కార్యాలయాలలో జయశంకర్ జన్మదిన ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పోలీసు కార్యాలయం ఏఓ భక్తప్రహ్లాద్, డీఎస్పీ జీవన్‌రెడ్డి, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు వెంకటి, టి.మురళి, చంద్రశేఖర్, సీసీ దుర్గం శ్రీనివాస్, అదనపు ఎస్పీ సీసీ గిన్నెల సత్యనారాయణ, రిజర్వ్ సిబ్బంది, పోలీసు ముఖ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో...**

విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని తెలంగాణ చౌక్‌లోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమలో విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు కట్ట కిష్టస్వామి, కేవీ చారి, నర్సిములు, స్వామి, దశరత్, కిష్టయ్య, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు ఉదారి నగేష్, కార్యదర్శి సత్యం, ప్రధాన కార్యదర్శి విజయ్, కొత్తపల్లి సంజయ్, హన్మంతు పాల్గొన్నారు.

**తుడుందెబ్బ ఆధ్వర్యంలో..**

తుడుందెబ్బ ఆధ్వర్యంలో జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గోడం గణేష్, ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, మహిళ అధ్యక్షురాలు గోడం రేణుక, ఉపాధ్యక్షురాలు ఉయిక ఇందిరా, మర్సుకోల అశోక్, సలాం వరుణ్ పాల్గొన్నారు.

**కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

తెలంగాణ సిద్ధంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుపుకున్నారు. స్థానిక తెలంగాణ చౌక్‌లో జయశంకర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు నవీన్‌రెడ్డి, నాగరాజు, ప్రభాకర్, సంటెన్న, నాగన్న, దశరథ్, మిసాల స్వామి, నరేందర్, నర్సిములు, రాహుల్, రంజిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

తెలంగాణ ప్రజల సాధికారత కోసం తన జీవితాన్ని సైతం అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాగరాజు వేముల అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయన చేసిన సేవలని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో రంజిత్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

**సైన్స్ కళాశాలలో...**

పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జగ్‌రామ్ అంతర్వేది, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జయశంకర్ ప్రత్యేక తెలంగాణ భావజాల పోరాటం వల్లనే రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సంగీత, శ్రావణి, మంజుల, రమాకాంత్, సంతోష్ కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ అశ్రాఫ్ అలీ, రాజ్ కుమార్, జ్ఞానేశ్వర్ విద్యార్థులు పాల్గొన్నారు.

**పాలిటెక్నిక్ కళాశాలలో..**

పట్టణంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ క్రాంతి కుమార్ పాల్గొని, ప్రొఫెసర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విద్యార్థులని ఉద్యేశించి మాట్లాడుతూ తెలంగాణకు చేసినటువంటి కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ నర్సయ్య, స్టూడెంట్ అడ్వైజర్ జి.రామేశ్వర్‌రెడ్డి, ఆఫీస్ అడ్మినిస్ట్రేటర్ రమాదేవి, అధ్యాపకులు నీల్ కమల్, రవికుమార్, సంజయ్ సింగ్, ఫాతిమా, సంగీత, హేమలత, మురళీకృష్ణ, కుమారస్వామి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలో...**

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్‌లో డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని జరుపుకున్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం ప్రొఫెసర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ పోరాట ప్రతిమను వారి స్ఫూర్తిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ స్వప్న, ఎన్‌సీసీ సీటీఓ చంద్రకాంత్, అధ్యాపకులు కోటయ్య, రేఖ, సౌజన్య, సంతోషిని, క్రునాల్, గోపాల్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

**డైట్ కళాశాలలో...**

పట్టణంలోని డైట్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్యేశించి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని సమైక్యవాదుల చేతిలో నలిగిపోతున్న తెలంగాణను కాపాడుకోవాలనే దృక్పథంతో జయశంకర్ సిద్ధాంతం రూపొందించారని అన్నారు. కార్యక్రమంలో డైట్ సిబ్బంది ఉన్నారు.

**నిర్మల్ :** ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని జయశంకర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ఎంతోమందికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే పేద, బడుగు, బలమైన వర్గాల జీవితాలు బాగుపడతాయని అహర్నిశలు శ్రమించిన వ్యక్తి జయశంకర్ అని అన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

ప్రొఫెసర్ జయశంకర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు, మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ చౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేయాలని, కలలు కన్నా వ్యక్తి అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. తను చూపిన బాటలో మనం అందరం నడవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో...**

ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ సూర్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ యోనుస్ అలీ, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ అశోక్, ఆర్‌ఐలు రాంనిరంజన్, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఆఫీసు సూపరింటెండెంట్‌లు శ్రీనివాస్, నర్సమ్మ, ఆర్ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**ఉట్నూర్ :** తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని ఐటీడీఏ ఏపీఓ జాదవ్ వసంతరావు అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారి రాథోడ్ భీమ్‌రావు, ఐటీడీఏ మేనేజర్ లింగు, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ సిబ్బందిలు, అధికారులు పాల్గొన్నారు.

**భైంసా :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు తెలంగాణ రాష్ట్ర ప్రజల్లో చిరస్మరణీయంగా ఉంటాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం భైంసా పట్టణంలోని జయశంకర్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మార్గదర్శనంలోనే తెలంగాణ ఉద్యమం ఉధృతమై రాష్ట్ర అవతరణ ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు విలాస్ గాదెవార్, స్వర్ణకార సంఘం నాయకులు పాల్గొన్నారు.










**సిరికొండ :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్, కార్యాలయ సిబ్బంది రాజేశ్వర్, గోపాల్, విజయ్ పాల్గొన్నారు.

**నార్నూర్ :** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్ తదితర కార్యాలయాల్లో మంగళవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ సాధన కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, అయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్‌లాల్, ఎంపీఓ స్వప్న షీలా, సూపరింటెండెంట్ గంగాసింగ్, ఏపీఓ సురేష్, తహసీల్దార్ రాజలింగం, డీటీ అమృత్‌లాల్, బాపూరావ్, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, నాయకులు మహేందర్, గోవింద్ ఉన్నారు.

**లోకేశ్వరం :** మండలంలోని మన్మధ్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మల్కాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనే ఊపిరిగా జీవించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల పితామహుడు జయశంకర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్కాగౌడ్, ఉపాద్యాయులు, గంగాధర్, రాజేందర్, సుధీర్ కుమార్, గోదావరి, విద్యార్థులు పాల్గొన్నారు.

**బజార్‌హత్నూర్ :** మండలంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే.సునీల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సేవలను, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో వారి పాత్రను వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధికరణలో ప్రొఫెసర్ జయశంకర్ కృషి ఎంత ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షిండే జ్ఞానేశ్వర్, కళాశాల సిబ్బంది నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**తలమడుగు :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్‌రావు, సుంకిడి పాఠశాల ఇన్‌చార్జ్ శ్రీనివాస్, స్వామి, ఉపాధ్యాయులు గజానన్, వై.రామ్‌రెడ్డి, సుకుమార్ పెట్కులే, సుజాత, నాందేవ్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**కుభీర్ :** మండల కేంద్రంతో పాటు పార్డి(బి), పల్సి, సోనారి గ్రామాల్లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు లవకుశ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉద్యమకారుడు పుప్పాల పీరాజి, మండల నాయకులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూజలు చేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బషీర్‌బాబు, రాజేశ్వర్, మండలాధ్యక్షులు బషీర్, సీనియర్ నాయకులు ప్రకాష్, విజయ్, శ్రీనివాస్, రాందాస్, బాబు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశలు పాల్గొన్నారు.

**నార్నూర్ :** మండలంలోని జామడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలతో పాటు ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో మంగళవారం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తెలంగాణ సాధన కోసం అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, అయన చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చౌహాన్ వందన, నెహ్రూ, పాఠశాల సిబ్బంది విశ్వనాథ్, కైలాష్, పుష్పలత, ప్రేమ్ కుమార్, శివాజీ, గంగాధర్, చంపావతి, హరిచంద్, కల్పన, రవీందర్, మల్కు, రాజ్యలక్ష్మి ఉన్నారు.







## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నియోజకవర్గంలో లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పాయల శంకర్ పంపిణీ చేశారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో 170 మందికి చెక్కులను అందించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయివేట్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చు అయితే ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా వేలల్లో ఇస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ఐదు లక్షల రూపాయల నుంచి పది లక్షలకు పెంచామని చెబుతున్న ప్రభుత్వం అది ఎక్కడ కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రయివేట్ ఆస్పత్రుల్లో ఆ రోగం ఆరోగ్యశ్రీలో రాదని చెబుతున్నారన్నారు. పేదలకు ప్రయివేట్‌లో రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందించేలా ప్రభుత్వం చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలి

నవతెలంగాణ-ఉట్నూర్

పేద కుటుంబాలు ప్రతీ ఒక్కరూ బీమా చేయించుకోవాలని జిల్లా పోస్ట్ ఆఫీస్ సూపరింటెండెంట్ అధికారి సిద్ధార్థ అన్నారు. మంగళవారం మండలంలోని లక్కారం గ్రామంలో బీమాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ప్రమాద బీమా ఎంతో ఆసరాగా ఉంటుందని అన్నారు. కుటుంబ యజమాని ప్రమాదవశాత్తు మృతి చెందిన బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ డబ్బులు వస్తాయని అన్నారు. దీంతో ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని అన్నారు. ప్రతిఏటా ప్రమాదంలో చాలామంది మృతి చెందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చే విధంగా పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.



అనంతరం ప్రమాదంలో గాయపడిన పాత ఉట్నూర్‌కు చెందిన డోలి పరమయ్యకు రూ.60 వేల చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పోస్టల్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ కుమార్, ఐపీఓ రాజురెడ్డి, ఎస్పీఎం తిరుపతి, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, కార్యదర్శి జగదీష్, రమేష్, బీపీఎం నర్సింగరావు, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ముథోల్

ముథోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం కాంగ్రెస్ మండల నాయకులు అఫ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ముథోల్ నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సేవలను వారు ప్రశంసించారు. మాజీ ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎజాజోద్దీన్, పీఏసీఎస్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బోయిడి అనిల్, రాంరెడ్డి, అరిపోద్దీన్, నాయకులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పోతన్న యాదవ్, విశ్వంబర్, కిష్టయ్య, బాబురావు, రాజారెడ్డి గౌతం, బషీర్,షేమిమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పుతో అణగారిన వర్గాలకు న్యాయం




నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడం చారిత్రత్మాక విజయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కాంబలే బాలాజీ అన్నారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో అన్నాభావు సాఠే చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ మాదిగలు గత 30 సంవత్సరాల నుంచి చేస్తున్న ఉద్యమానికి చివరకు న్యాయం జరిగిందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పును అందరు గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, విజయ్ పాల్గొన్నారు.

**ఇచ్చోడ :** ఎస్సీ వర్గీకరణ 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంలో మంగళవారం మండలంలోని ఆడేగామ(కె) గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు బరుకుంట సుభాష్, నాయకులు బరుకుంట ఎర్రయ్య, నల్ల గంగన్న శంకర్, ఆశన్న, దర్శనాల పోశెట్టి పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

● ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలోని కేబి కాంప్లెక్స్‌లో పీఎమ్మార్సీ భవనంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఆదివాసీ సంఘాలతో కలిసి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాలు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్



నవతెలంగాణ-సారంగాపూర్

మండలంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సతీష్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. పీపీ బాధ్యతలు చేపట్టిన సతీష్ మొదటిసారిగా ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయాధికారులు శాలువాతో సత్కరించారు. వీరి వెంట ఎస్సై శ్రీకాంత్, కాంట్రాక్టర్ జగన్మోహన్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రమణారావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
బుధవారం | 07 ఆగస్టు, 2024 | www.navatelangana.com


## జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-కౌటాల



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపీఓ మహేందర్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి మోర్లె నాగేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీపీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఈ నెల 8న నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలి : కలెక్టర్

నవతెలంగాణ-వాంకిడి



గ్రామాల్లో స్వచ్ఛత పాటించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీని కలెక్టర్ సందర్శించారు. పంచాయతీలోని సానిటేషన్, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల సిబ్బంది ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. అపరిశుభ్రత ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆయనతో పాటు తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీఓ నజ్రత్ ఉల్లాఖాన్, అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సార్ యాదిలో పులకరించిన జిల్లా



ఆసిఫాబాద్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, అధికారులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ సాధించడంలో గొప్ప త్యాగధనుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ యాదిలో మంగళవారం జిల్లా పులకరించింది. జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిలు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1934లో జన్మించిన ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం తపించి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. పాఠశాల స్థాయి నుండి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన కోసం నిరంతర కృషి చేసిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల జిల్లా అధికారులు అశోక్, సజీవన్, భాస్కర్, సురేష్, వెంకటపతి, సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్ పాల్గొన్నారు.

**విలిన విద్య కేంద్రంలో**

జిల్లా కేంద్రంలోని విలీన విద్య కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయ బాబు, విలీన విద్య కోఆర్డినేటర్ మధుకర్ పాల్గొన్నారు.

**విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో**

జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆసిఫాబాద్ యూనిట్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకల్లో సంఘం జిల్లా అధ్యక్షుడు కరుణాగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో గజ్జెల పోచన్న, వినోద్, రాజేశ్వర్, సిరాజుల్ హక్, నర్సయ్య, మధుకర్, వెంకటేష్, వెంకన్న, కనకమ్మ పద్మ, పిల్లి సత్తమ్మ, సుమతి పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ కార్యాలయంలో**

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డిఎస్పీ సదయ్య, ఆసిఫాబాద్ సీఐ సతీష్, ఆర్ఐ పెద్దన్న పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీఓ శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**వాంకిడి** : మండలంలోని వివిధ కార్యాలయాల్లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రయ్య ఆధ్వర్యంలో అధ్యాపకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు.

**తిర్యాణి** : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఎంపీడీఓ మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సేవలను కొనియాడుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

**కెరమెరి** : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్ర పటానికి ఎంపీడీఓ అంజత్ పాషా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ ఇష్తేకార్ అహ్మద్, ఈజీఎస్ సిబ్బంది పవన్ పాల్గొన్నారు.

**దహెగాం** : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత డిప్యూటీ తహసీల్దార్ లలిత, ఆర్ఐలు నాందేవ్, శృతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కౌటాల** : ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి వేడుకలు మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ మహేందర్, కార్యదర్శులు సాయికృష్ణ, శ్రావణి, సిబ్బంది పాల్గొన్నారు.

**రెబ్బెన** : తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను బెల్లంపల్లి ఏరియా గోలేటి జీఎం కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. జీఎం రవి ప్రసాద్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి, ఎస్ఎం టూ జీఎం నరేందర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమళ్ల తిరుపతి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రకాష్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**ఖైర్‌గూడ ఓసీలో..**

బెల్లంపల్లి ఏరియా ఖైర్‌గూడ ఓపెన్ కాస్ట్‌లో ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గని యాక్టింగ్ మేనేజర్ మధుసూదన్, సీనియర్ పీఓ నాగుల వేణు, ఖైర్‌గూడ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోలేటి ఆర్గనైజింగ్ కే.కిరణ్ బాబు, ఖైర్‌గూడ సహాయ కార్యదర్శి మాల ఓదెలు, ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు ఆవుల మల్లేష్, దిలీప్, రాయిని రాజయ్య, షకీల్, నరేష్, ధర్మయ్య పాల్గొన్నారు.

**బెజ్జూర్** : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భుమేశ్వర్ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ భీమ్లా నాయక్, సీనియర్ అసిస్టెంట్ అచ్యుతరావు, జూనియర్ అసిస్టెంట్లు జావీద్, శ్రీహరి, ప్రసాద్, ప్రకాష్, కృష్ణమూర్తి, నాయకులు తెలంగాణ జావిద్, తంగడపల్లి మహేష్, అబ్దుల్ హకీమ్, దేవాజి పాల్గొన్నారు.

**సిర్పూర్(టి)** : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను తహసీల్దార్ కార్యఆలయంలో నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి తహసీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం జయశంకర్ చేసిన సేవలను గుర్తించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



















## లభ్యంకాని ఆచూకీ

- గాలింపు చర్యలు నిలిపివేసిన పోలీసులు
- ఈతగాళ్లతో జలపాతం లో గాలిస్తున్న పోలీసులు



నవతెలంగాణ-తిర్యాణి

మండలంలోని గుండాల జలపాతంలో గల్లంతైన యువకుని సమాచారం సాయంత్రం వరకు తెలియరాలేదు. సోమవారం సాయంత్రం గుండాల జలపాతంలో పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన సంగి రిషి ఆదిత్య గల్లంతు కాగా మంగళవారం ఉదయం నుండి పోలీసులు అతని ఆచూకీ కోసం జలపాతంలో గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడేదాకా గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు తాత్కాలికంగా గాలింపు చర్యలను నిలిపివేశారు. గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, తిరిగి బుధవారం ఉదయం గాలింపు చర్యలను చేపడుతామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## రోడ్డుకు మరమ్మతు చేయించండి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

సిర్పూర్ నుండి మేడిపల్లి గ్రామం వరకు ఉన్న రోడ్డు వర్షం కారణంగా గుంతలు ఏర్పడ్డాయని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని మరమ్మతు చేయించాలని గ్రామాల ప్రజలు కోరారు. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సిర్పూర్ జడ్పీఎస్ పాఠశాల నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు పెద్దపెద్ద నీటి గుంటలు ఏర్పడి వాటిలో వర్షపు నీరు నిండి ఉండడంతో ఈ రోడ్డు నుండి చీలపల్లి, పూసుగూడ, రావనిపెల్లి, మాలిని, మేడిపల్లి, లింబుగూడ తదితర గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురైన వారిని తీసుకెళ్తుండగా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయని తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్ స్పందించి త్వరలోనే పనులు చేపిస్తానని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఇందులో మాజీ సర్పంచ్ సూర్పం అర్జు, ముల్కాల ఓదెలు, నేతుల లింగమూర్తి, శ్రీనివాస్, బాపు, మొగిలి, అశోక్, ఆర్య, వెడ్మ మనిషా ఉన్నారు.

## ఎస్సీ డిక్లరేషన్ హామీ అమలు చేయాలి



నవతెలంగాణ-రెబ్బెన

కాంగ్రెస్ చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు, బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు డోంగ్రి నందకిషోర్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ రామ్మోహన్ రావును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్లలో నిర్వహించిన సభలో అంబేద్కర్ అభయహస్తం, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, షెడ్యూల్డ్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునః నిర్మాణం తదితర అంశాలకు రాష్ట్ర బడ్జెట్లో ఎలాంటి విధులు కేటాయించలేదన్నారు. వెంటనే హామీలను నెరవేర్చాలని, ఎస్సీలను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, రెబ్బెన పట్టణ అధ్యక్షులు పసుపులేటి మల్లేష్, సచిన్ జైస్వాల్ పాల్గొన్నారు.

## సిర్పూర్ ఎఫ్ఆర్ఓగా హుస్సేన్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



సిర్పూర్ రేంజ్ అటవీ క్షేత్రాధికారిగా నీల్వాయి రేంజ్ నుండి బదిలీపై వచ్చిన హుస్సేన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిర్పూర్ రేంజ్‌లో విధులు నిర్వహించిన పూర్ణచందర్ బెల్లంపల్లి రేంజ్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన హుస్సేన్ మాట్లాడుతూ అటవీ సంపదతో పాటు వన్యప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతి పౌరునికి ఉందని, అటవీ ప్రాంతంలో నివసించే ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరానికి స్పందన

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆస్పత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి 31 మంది హాజరు కాగా ఇందులో 13 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి బెల్లంపల్లి లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు చేయించనున్నట్లు సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అనిత దంపతులు తెలిపారు. అనంతరం లయన్ బాబూరావు జన్మదినం పురస్కరించుకొని కంటి పరీక్షలకు వచ్చిన వారికి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అప్తామలజిస్ట్ వసీ, గోపీ పాల్గొన్నారు.



## ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టాలి

- అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి
- భూగర్భ జలాలు పెంపొందించేందుకు చర్యలు



కెరమెరి : మొక్కలు నాటి నీరు పోస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

నవతెలంగాణ-కెరమెరి

ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపెట్టాలని అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. రెండో రోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలకు ఉపయోగపడేలా ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టాలని అధికారులకు సూచించారు. మండలంలోని ప్రతి పాఠశాల పరిధిలో వర్షపు నీరు భూమిలోనే ఇంకిపోయేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. మోడీ ప్రాథమిక పాఠశాలలో వంట గదిని నిర్మించాలని అడిషనల్ కలెక్టర్‌కు పాఠశాల ఉపాధ్యాయుడు విన్నవించారు. ఉర్దూ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయున్ని సర్దుబాటు చేయాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో డీఆర్డీఓ దత్తరాం, ఎంపీడీఓ అంజత్ పాషా, నోడల్ అధికారి ఆడే ప్రకాష్, ఈజీఎస్ ఏపీఓ మల్లయ్య, ఏపీఎం జగదీశ్వర్, మాజీ ఎంపీపీ పెందూర్ మోతీరాం, మాజీ సర్పంచ్ కుంరం నాణేశ్వర్ పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్** : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛదనం పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆసిఫాబాద్ ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మోతుగూడలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హోదాలో హాజరయ్యారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనేలా చూడాలన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బెజ్జూరు** : మండలంలో మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం కొనసాగుతోంది. రెండవ రోజు మండలంలోని వివిధ గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో రోడ్లు, వీధుల్లో బురద నీటి గుంతలపై బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేశారు. పిచ్చి మొక్కలను తొలగించి శ్రమదానం నిర్వహించారు. ఎంపీడీఓ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామపంచాయతీలో కార్యదర్శులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పాపన్నపేట గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో నీటి పరీక్షలు చేపట్టారు.

**రెబ్బెన** : పర్యావరణాన్ని సంరక్షించుకోవడం కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరమని డీపీఓ బిక్షపతి అన్నారు. మండలంలోని సోనాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను పారిశుద్ధ కార్మికులతో తొలగించారు. గ్రామాల్లో పారిధ్యం పాటించాలని డీపీఓ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరమ్మ, ఇన్‌చార్జి కార్యదర్శి మురళి, కారోబార్ సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ : నీటిని పరిశీలిస్తున్న అధికారులు



రెబ్బెన : పారిశుధ్యంపై సూచనలు చేస్తున్న డీపీఓ భిక్షపతి

## మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీఓలు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్‌లతో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, నియంత్రణలో భాగంగా విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించాలన్నారు. కళాశాలలు, పాఠశాలలలో డ్రగ్స్ తీసుకోవడం వలన కలిగే ఆరోగ్యపరమైన సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాలు మెదడుపై చూపే చెడు ప్రభావాన్ని వివరించాలన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో జిల్లాలో గంజాయి సాగుపై ప్రత్యేక పర్యవేక్షణ జరుపాలని, జిల్లా, మండల, గ్రామస్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఉపాధ్యాయులు విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ ఆరోగ్య పథకం క్రింద ప్రత్యేక నంబర్ 14416 ఏర్పాటు చేయడం జరిగిందని, ఆరోగ్య సంబంధిత అంశాలపై సందేహాలు, సేవలకు సంప్రదించవచ్చని తెలిపారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నం.14446 నంబర్లలో సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం భట్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన మంగళవారం కాగజ్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. స్థానిక 27, 28 వార్డులలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ మొక్కలను అందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు డొంగ్రి సునీల్, పంబాల సుజాతతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 11న గద్దర్ సంస్మరణ సభ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజా యుద్ధనౌక గద్దర్ మొదటి వర్ధంతిని పురస్కరించుకొని ఈ నెల 11న కాగజ్‌నగర్‌లో గద్దరన్న సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు సభ ఆహ్వాన సంఘం కన్వీనర్ అల్లి రాజయ్య, కోశాధికారి ఎం జయదేవ అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంఘాల, ఉపాధ్యాయ, కార్మిక, విద్యార్థి మరియు రిటైర్డ్ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక సంతోష్ ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం రెండు గంటలకు ఈ సభ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. దీనికి ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం, తెలంగాణ ధూం ధాం వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, సామాజిక ఉద్యమకారుడు సుందిళ్ల రాజన్న హాజరు కానున్నట్లు తెలిపారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రోహిత్ దేశ్పాండేను బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలు వారి మధ్య చర్చకు వచ్చినట్లు తెలిసింది. గిరిజన జిల్లా కావడంతో భూ సమస్యలు ఎక్కువగా ఉంటాయని వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మంచిర్యాల
4
బుధవారం | ఆగస్టు 07, 2024 | www.navatelangana.com

## అక్రమంగా నిల్వ ఉంచిన కలప పట్టివేత

నవతెలంగాణ-దండేపల్లి



మండలంలోని మామిడిపల్లి పంచాయతీ పరిధిలోని కోట్ల గిరిజన గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన కలపదులను పట్టుకున్నట్లు అటవిశాఖ అధికారులు తెలిపారు. పట్టుకున్న కలప విలువ సుమారు రూ.8 వేలు ఉంటుందని పేర్కొన్నారు. పట్టుకున్న కలపను తాళ్లపేట రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. అక్రమంగా అడవులు నరికి కలప తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలప పట్టుకున్న వారిలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి పోషమల్లు, బీట్ అధికారి అనిల్ కుమార్ ఉన్నారు.

## యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి

నవతెలంగాణ-జన్నారం



మండల కేంద్రంలో మంగళవారం ప్రజాయుద్ధనౌక గద్దర్ మొదటి వర్ధంతిని మంగళవారం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రభంజనం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ అన్న అనేకమందిని తన ఆట పాటలతో చైతన్యం చేశాడని తెలిపారు. వందల మందిని తన విప్లవ వారసులుగా తీర్చిదిద్దారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కృష్ణ, అభినయ్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-లక్షెట్టిపేట

లక్షెట్టిపేట ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. జయశంకర్ తెలంగాణ ఉద్యమంలో నిర్వహించిన పాత్రను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. తన్నీరు సురేష్ అద్యక్షత వహించారు. అనంతరం కళాశాలలో సాధారణ బదిలీ ద్వారా కళాశాలకు వచ్చిన నూతన అధ్యాపకులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మాహాత్మా సంతోష్, జాడి శంకరయ్య, తిరుపతి, చంద్రశేఖర్, నాగేశ్వర్, సల్లా శ్రీనివాస్, రాజ్ కుమార్, సంధ్యారాణి, కవిత, సతీష్, మహేష్ బోధనేతర సిబ్బంది మల్లారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**దండేపల్లి :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అఖిలభారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ట వెంకటేష్ చారి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రాజన్న, సంఘం నాయకులు చొప్పదండి రమేష్, నూతుల శ్రీకాంత్, మోదంపురం వెంకటేష్, వేమునూరు సత్యనారాయణ, కరుణాచారి, లక్ష్మీనారాయణ, రాజేశం, రాజమౌళి, బ్రహ్మం, సాయి, సత్తయ్య, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు భాను ప్రసాద్ పాల్గొన్నారు.



జన్నారంలో..

**జన్నారం :** నూతన తెలంగాణ రాష్ట్రం సాధించడంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అమోఘమైనదని, మండల మాజీ జడ్పీటకీసీ ఎర్ర చంద్రశేఖర్, తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి ఎంపీడీఓ శశికళ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండలంలో వారు వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించారు. జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి రాజ మనోహర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శశికళ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అలాగే విశ్వకర్మ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఆయా ప్రభుత్వాధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్, జిల్లా నాయకులు భరత్ కుమార్, ఫజల్ ఖాన్, శ్రీనివాస్ గౌడ్, కడార్ల నర్సయ్య, లెక్కల మల్లయ్య, దుమలరెడ్డి లక్ష్మణ్, శ్రీనివాస్, శంకర్, రాజన్న, మల్లేష్ పాల్గొన్నారు.



వేమనపల్లిలో..

**వేమనపల్లి :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారని, ఆ మహనీయుని ఆశయాల సాధనకు మనమంతా సమిష్టిగా కృషి చేయాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ కమల్ సింగ్, ఆర్ఐ ఎంఎ కాలిక్, సర్వేయర్ ఆశిష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మహేష్ పాల్గొన్నారు.

**కాసిపేట :** మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ జయంతి, యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని సామాజిక చైతన్య వేదిక తెలంగాణ జన సమితి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. జయశంకర్ సార్ గద్దర్ చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ శిలోజు మురళీ, సామాజిక చైతన్య వేదిక సలహాదారు మద్దినేని చిన్న భీమయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, భోగే పోశం, మెన్రపు రాజన్న, మాజీ కోఆప్షన్ సభ్యుడు సిరాజ్ ఖాన్ పాల్గొన్నారు.

**టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో**

**నస్పూర్ :** ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ 9వ జయంతి వేడుకలను టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొని నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయకార్యదర్శి పానుగంటి సత్తయ్య చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్,ఉత్తేజ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,నరేష్, దుర్గం రవికుమార్, గోపాల్,మారం శ్రీనివాస్,బియ్యాల మల్లేష్,బిరుదు శ్రీనివాస్ , జగదీష్, హరీష్, సల్మాన్, సంతోష్ రెడ్డి, రవి, చంద్రమోలి పాల్గొన్నారు.

**జీఎం కార్యాలయ ప్రాంగణంలో...**



నస్పూర్‌లో..

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయ ప్రాంగణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి పూల మాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కొమురయ్య, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కె వెంకటేశ్వర్‌రెడ్డి, డీజీఎం పర్సనల్ పి అరవిందరావు, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, పర్సనల్ మేనేజర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట :** మహనీయుల స్ఫూర్తితో ప్రజా హక్కులు సాధనకు పోరాడుతామని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. మంగళవారం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజాయుద్ధ నౌక గద్దరన్న వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శెనిగారపు లింగన్న, చాతరాజు రాజన్న, ముల్కల్ల రాందాస్, దొంత నర్సయ్య, భైరం లింగన్న, భైరం రవి పాల్గొన్నారు.

**కాసిపేట :** ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య జయ శంకర్ సార్ జయంతిని నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన చిత్రపటానికి మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ ఆలీ పూల మాలలు వేసి నివాళ్లర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ మెంబర్ సిరాజ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ ఆకుల లక్ష్మీనారాయణ, జూనియర్ అసిస్టెంట్ కే తిరుపతి పాల్గొన్నారు.

**హాజీపూర్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం తెలంగాణ



కాసిపేటలో..

సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్సార్ ఆశయ సాధనలో అంతా భాగస్వామ్యమై బంగారు తెలంగాణకు కృషి చేద్దామని జయంతి వేడుకల్లో పిలుపునిచ్చారు. ఎంపీడీఓ మధుసూధన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్పాండే, జిల్లా రవాణా శాఖా కార్యాలయంలో డీటీఓ సంతోశ్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అలాగే దొనబండలోని జయశంక విగ్రహానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం, స్థానికులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. పంచాయతీల్లో కార్యదర్శులు జయశంకర్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

**13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో..**

గుడిపేట 13వ పోలీస్ బెటాలియన్‌లో జయశంకర్ చిత్రపటానికి కమాండెంట్ వెంకటరాములు పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. వేడుకల్లో అసిస్టెంట్ కమాండెంట్ కాళిదాసు, ఆర్వీలు రవి, కుమారస్వామి, శ్రీనివాస్, శ్యామ్, గోపి, మారుతి, సురేశ్, ఆర్ఎస్ఐలు, శిక్షణ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన దావుల రంగాజీ(34) మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు దండేపల్లి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దావుజి గత రెండు సంవత్సరాలుగా మద్యానికి బానిసై విచిత్రంగా ప్రవర్తిస్తుండేవాడని ఇదే క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఏదో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఇంటి సమీపంలోని బోరింగ్ వద్ద వాంతులు చేసుకుంటుండగా మృతుని కుమార్తె గమనించి కుటుంబ సభ్యులకు తెలియజేసింది. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి పురుగుల మందు తాగినట్టు గమనించి వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కొరకు మంచిర్యాల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుని భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## చీపురు పట్టి ఊడ్చి శుభ్రం చేసిన ఎంపీడీఓ



నవతెలంగాణ-జన్నారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పచ్చదనం-స్వచ్ఛతనం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణ ముందు ఎంపీడీఓ శశికళ చీపురు పట్టి ఊడ్చి శుభ్రపరిచారు. అనంతరం సిబ్బందితో కార్యాలయం ఆవరణంలో మొలిచిన పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శ్రమదానం చేసి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ఇళ్ల చుట్టూ శుభ్రపరచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. అన్ని పానీయ నీటి వనరులను చేయాలని దిగువ స్థాయి అధికారులకు సూచించారు. ప్రతిరోజు క్లోరినేషన్ తప్పకుండా చేయాలన్నారు. నీటి సరఫరా కిలోమీటర్ల వద్ద క్లోరినేషన్ స్థాయిలను పరీక్షించాలన్నారు. వర్షపు నీటి సరఫరా ఉన్న భవనాలను గుర్తించి వాటిని వెంటనే నీటిని భూమిలోకి ఇంకే విధంగా చేయాలన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఈ నెల 9 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## న్యాస్ సర్వేలో కాంప్లెక్స్ పాఠశాలను ముందు ఉంచాలి



నవతెలంగాణ-దండేపల్లి

ఏడాది నవంబర్ మాసంలో జరిగే జాతీయ సాధన సర్వే(న్యాస్)లో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలను జిల్లాలోనే అగ్రగామిగా నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని స్థానిక కాంప్లెక్స్ ప్రదనోపాధ్యాయులు శంకర్ గౌడ్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి మండలాలకు చెందిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పరీక్షల్లో మన జిల్లా వెనుకబడి ఉన్నందున ఈసారి పరీక్ష విధానానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం ఇటీవల ఫిజికల్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కొట్టే రాజనాలను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు పాత రమేష్, బోలిశెట్టి రాజన్న, కాంప్లెక్స్ కార్యదర్శి అప్పుల మనోహర్, కుంచె కిషన్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## పంటలలో సస్యరక్షణపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. మంగళవారం జన్నారం పట్టణంలోని పోన్కల్ రైతు వేదికలో రైతులకు పంటలలో సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణ, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంగీత, ఏఈఓలు త్రిసంధ్య, అక్రమ్, దివ్య, పలు గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సిబ్బందికి సన్మానం

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పనిచేసిన సిబ్బంది ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా వేరే దేవస్థానానికి వెళ్తున్న వారిని ఆలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్ అంజన్న గూడెం దేవాలయానికి గత 30 సంవత్సరాలుగా దేవస్థానానికి ఎనలేని సేవలు చేశారని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-వేమనపల్లి

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ అన్నారు. మంగళవారం ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వర్‌తో కలిసి ప్రహరీ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యసనం ఒక ప్రాణాంతక వ్యాధని, వ్యసనపరులు దీర్ఘకాలం పాటు దానికి బానిసై తమ ఉనికిని కోల్పోతున్నారని తెలిపారు. మత్తు పదార్థాలకు అలవాటు పడే యువత శారీరక రుగ్మతలకు లోనై, జ్ఞాపకశక్తి కోల్పోయి, విచక్షణ, విజ్ఞత కోల్పోయి నేరాలకు పాల్పడుతూ దురదృష్టవశాత్తు కేసుల్లో నిందితులుగా మారుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగించడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- మున్సిపల్ కమిషనర్ సతీష్




నవతెలంగాణ-నస్పూర్

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ కమిషనర్ సతీష్, మున్సిపల్ చైర్మన్ వేణు అన్నారు. నస్పూర్ మున్సిపల్ 16వ వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వారు ఎయిమ్స్ స్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకుని, రోగాలు రాకుండా చూసుకోవాలని, మొక్కలను పెంచాలని, ప్లాస్టిక్‌ను నిషేధించాలని సూచించారు. అలాగే 25 వార్డులలో మంచినీటి వనరుల వద్ద శుభ్రత, క్లోరినేషన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లావణ్య దేవేందర్, ఎయిమ్స్ స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోటగిరి రాజయ్య పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై అవగాహన



నవతెలంగాణ-వేమనపల్లి

తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా.రాజేష్ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన పాపకు శ్రేష్ఠమని, బిడ్డ పుట్టిన 24 గంటల్లో ముర్రుపాలు తాగించాలన్నారు. దానిద్వారా వారికి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలతో పాటు సామాజిక ఆరోగ్య అధికారి రాజారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ అపరంజి, రాంశెట్టి బాపు పాల్గొన్నారు.

**లక్షెట్టిపేట :** మండలంలోని ఉత్కూర్ గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రం-1లో ఈ నెల ఒకటి నుంచి ఏడో తారీఖు వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా పలువురు తల్లిలకు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ప్రతి బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి, తల్లులు, చిన్న పిల్లలు, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు హాజరయ్యారు.



# కాసిపేట-2 ఇన్‌క్లైన్‌ను సందర్శించిన జీఎం




నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిని మందమర్రి ఏరియా జీఎం ఏ మనోహర్ మంగళవారం సందర్శించారు. గనిలో జరుగుతున్న పని విధానాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్క ఉద్యోగి అంకితభావంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి తమ వంతు కృషి చేయాలన్నారు. ఎల్లవేళలా ప్రతి ఉద్యోగి రక్షణ చర్యలను పాటిస్తూ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. రాంబో షేప్డ్ పిల్లర్ల జంక్షన్స్‌ను స్ట్రెంతెన్ చేయడం కొరకై పని పరిస్థితులను మెరుగుపరచడానికి వెర్టికల్ సపోర్ట్ అవసరమని గ్రూప్ ఏజెంట్ గని మేనేజరుకు జీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, గ్రూప్ ఇంజనీర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు ఆండ్రాయిడ్ టీవీ వితరణ

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని రెబనపల్లి ప్రాథమిక పాఠశాలకు లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు గుండా మల్లికార్జున్ ఆండ్రాయిడ్ టీవీని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కూడా ఈ పాఠశాలకు అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పాఠశాల సిబ్బందికి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నిర్మల్



సీఎంఆర్ఎఫ్ చెక్కులను నిర్మల్ ఎమ్మెల్యే, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మంగళవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. నిర్మల్ నియోజకవర్గంలోని సోన్, నిర్మల్ రూరల్, సారంగాపూర్, నర్సాపూర్, దిలావర్‌పూర్, మండలాలకు చెందిన. 269 మంది లబ్ధిదారులకు రూ.63 లక్షల 71వేలను అందజేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి

నవతెలంగాణ-సారంగాపూర్



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీడీఓ లక్ష్మీకాంతారావు అన్నారు. మంగళవారం మండలంలోని యాకర్‌పల్లి గ్రామపంచాయతీలో ప్రొఫెసర్ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు యాకర్‌పల్లిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నందకుమార్, ఏపీఓ లక్ష్మారెడ్డి, గ్రామ సెక్రటరీ రాజ్ మోహన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, టీపీ రోజా, ఫీల్డ్ అసిస్టెంట్ నాగయ్య, ఏఎన్ఎం సునీత, అంగన్‌వాడి టీచర్ అమృత, ఆశ వర్కర్ రామ, ఐకేపీ సీసీ స్వాతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెలుగని వీధి దీపాలతో ప్రజల ఇబ్బందులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మోతుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో అప్పపెల్లికి వెళ్లే రహదారిలో కొంతకాలంగా వీధి దీపాలు వెలుగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అధికారుల దృష్టికి సమస్య తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే హైవేపై విద్యుత్ వెలుగులు వెదజిమ్ముతుంటే తమ కాలనీలో మాత్రం వీధి దీపాలు వెలుగకపోవడంపై ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెలుతురు లేకపోవడంతో రాత్రి పూట పంట పొలాల నుండి పాములు గ్రామంలోకి వస్తున్నాయని, దీనితో ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయంతో బతుకుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## సుష్మాస్వరాజ్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-ఉట్నూర్

తెలంగాణ చిన్నమ్మా సుష్మాస్వరాజ్ సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా కార్యదర్శి కొండరి రమేష్ అన్నారు. మంగళవారం మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యదర్శి సతీష్, మండల కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు శేషారావు, నాయకులు రవి, పోశన్న, ఉప్పుమోళ్ల దేవిదాస్, హెచ్ రాథోడ్ విఠల్, పులి శ్రీకాంత్, మహేందర్, తరుణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ముధోల్ సంత వేలంపాట

నవతెలంగాణ-ముధోల్

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో ప్రతి గురువారం నిర్వహించే వారసంతకు 2024-25 సంవత్సరానికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు ముధోల్ మేజర్ గ్రామపంచాయతీ ఈఓ ప్రసాద్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు బుధవారం ఉదయం పంచాయతీ కార్యాలయానికి వచ్చి రూ.10వేలు డిపాజిట్ చెల్లించిన అనంతరం 10:30గంటలకు నిర్వహించే వారసంత వేలంపాటలో పాల్గొనాలని కోరారు. మిగితా వివరాలకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన గంజాయి పట్టివేత



నవతెలంగాణ-బోథ్

మండలంలోని గుర్రాల తండా గ్రామానికి చెందిన చవాన్ గులాబ్ సింగ్, చవాన్ దేవిసింగ్ అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచినట్లు ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ తెలిపారు. ఎక్సైజ్‌శాఖకు చెందిన ఎస్‌టీఎఫ్ అధికారి శివ వారి బృందానికి అందిన సమాచారం మేరకు మంగళవారం బాధితుల ఇంటిలో సోదాలు చేయగా తన సొంత చేనులో ఉన్నట్లు తెలిపారు. చేనులో సోదా చేయగా అక్కడ 2.169 కిలోల గంజాయిని నిల్వ ఉండగా, వాటిని పట్టుకొని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నింధితులను పట్టుకొని అరెస్టు చేశామని పేర్కొన్నారు.

## అక్రమ కలప పట్టివేత



నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో అక్రమంగా నిల్వ ఉన్న కలపను అటవీశాఖ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. డిప్యూటీ రేంజ్ అధికారి గీరయ్య ఆధ్వర్యంలో పలు కార్పెంటర్ల ఇండ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉన్న కలపను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కలప విలువ రూ.30 వేల వరకు ఉంటుందని తెలిపారు. నిల్వ ఉంచిన కార్పెంటర్లపై కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా కలప స్మగ్లింగ్‌కి పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కలేందర్, ఈశ్వర్, ప్రవళిక, బేస్ క్యాంప్ సిబ్బంది నిరంజన్, మారుతి, లేతు రమేష్, జంగు, నితీష్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్‌లో వీలినం అయిన వార్డుల్లో అనేక సమస్యలున్నాయని, నిధులు లేని కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డు నంబర్ 12 పరిధిలో గల 170 కాలనీలో పర్యటించారు. కాలి నడకన తిరుగుతూ రోడ్లు, మంచి నీటి సరఫరా, మిషన్ భగీరథ పైప్‌లైన్ల గురించి కమిషనర్ ఖమర్ అహ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విలీన వార్డులు నిధుల లేమితో అనేక సమస్యలతో కొట్టుమిట్టడుతున్నాయన్నారు. వాటిని స్వయంగా తెలుసుకోవడానికి 170 కాలనీలో పర్యటించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద రూ.250 కోట్లు ఇచ్చిందని, ఆ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు టెండర్ అయిందని, పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు కూడా సమస్యలున్న వార్డుల్లో పర్యటిస్తు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ పవన్ నాయక్, బీజేపీ కౌన్సిలర్ ఆకుల ప్రవీణ్, డీఈ తిరుపతి, నాయకులు మహేందర్, సాయి, కలీం ఉన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ జయంతిని మంగళవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైయివేట్ కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రిటైర్డ్ ఉద్యోగ సంఘం భవనంలో జయశంకర్ జయంతితో పాటు యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎం జయదేవ అబ్రహం, కార్యదర్శి ఎం శివప్రసాద్ నాయక్, సభ్యులు షేక్ మహబూబ్, బావండ్లపల్లి నర్సయ్య, ఎం సుభాష్, కె నర్సన్న, పి అంకయ్య, అన్వర్ అహ్మద్, పురుషోత్తం పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డి జనార్దన్, ఎం రాజేశ్వర్, శారద, దేవేందర్, వెంకటేశం, రోజ్‌మేరి, కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దత్తాత్రేయ పాల్గొన్నారు.

**సుష్మాస్వరాజ్ వర్ధంతి కూడా..**

తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతితో పాటు గద్దర్, బీజేపీ నాయకురాలు, తెలంగాణ చిన్నమ్మగా పిలువబడే సుష్మాస్వరాజ్ వర్ధంతిని కూడా ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, సభ్యులు ఎస్ఆర్ మూర్తి, సీతారాం, పురుషోత్తం, ఆకుల నాగేశ్వర్‌రావు, ఫారూఖ్, జబ్బార్‌ఖాన్, అన్వర్, హబీబ్, ప్రవీణ్, రాజేశ్ పాల్గొన్నారు.

## 13న మహాసభలు జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి అన్నారు. ఈ నెల 13న నిర్వహించబోయే ఏడవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం జిల్లా కేంద్రంలోని కొమురం భీం భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం నిరంతరం మహిళల హక్కుల కోసం, మహిళా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, అకృత్యాలు, సారాకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. అలాగే స్త్రీ, పురుష సమానత్వం కోసం, మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ నెల 13న జిల్లా కేంద్రంలోని కొమురం భీం భవనంలో నిర్వహించబోయే ఏడవ జిల్లా మహాసభకు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా నాయకులు పెర్క గంగమ్మ, తారాభాయి, లక్ష్మి పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీత చిలుక సతీష్‌కు సన్మానం

నవతెలంగాణ-బోథ్

మండలంలోని కన్గుట్ట గ్రామ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ నోడల్ ఆఫీసర్ పోశెట్టి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు విశిష్ట ఉపాధ్యాయ పురస్కార అవార్డు గ్రహీత చిలుక సతీష్‌ను సన్మానించారు. బోధనలో వినూత్నమైన కార్యక్రమాలను నిరంతర చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి సతీష్ పాటుపడుతున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. మరింతగా ఎదగాలని, మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్‌కుమార్, విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఉపాధ్యక్షులు రమణ, సభ్యులు కైపెల్లి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన అధికారులకు సన్మానం

నవతెలంగాణ-బోథ్

ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో జీవన్‌రెడ్డి, గ్రామపంచాయతీ ఈఓ అంజయ్యను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. స్థానికంగా ఉన్న కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి కురుమే మహేందర్, నాయకులు మెరుగు భోజన్న, నాగేందర్, చంద్రమోహన్, రాజశేఖర్ పాల్గొన్నారు.



## బదిలీ అధికారులకు సన్మానం



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా నుండి వివిద ఏరియాలకు బదిలీపై వెళ్తున్న అధికారులకు జీఎం డీ. రవి ప్రసాద్ అధ్యక్షతన కాన్ఫరెన్స్ హాల్‌లో సన్మానించారు. ఖైర్‌గూడ పీఓ సత్యనారాయణ శ్రీరాంపూర్ ఎస్‌ఓ టూ జీఎంగా, డీజీఎం ఫైనాన్స్ రామారావ్ నైని, ఒడిషాకి, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్ ఆర్‌జీ-2 ఏరియాకి బదిలీ అయ్యారు. మంగళవారం సమావేశం నిర్వహించి సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూజీఎం నరేందర్, అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణకు నిధుల కేటాయింపుపై హర్షం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణ కోసం విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంపై టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శాంతి కుమారి, ఇందురావులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల రెండో తేదీన ఇచ్చిన హామీ మేరకు మూడో తేదీన ఉత్తర్వులు విడుదల చేయడం సంతోషంగా ఉందని, పాఠశాలల పరిశుభ్రతకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## బెల్లంపల్లి ఏరియా జీఎం బదిలీ

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా జీఎం డి.రవి ప్రసాద్ బదిలీ అయ్యారు. మంగళవారం సింగరేణి యాజమాన్యం 9 మంది అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో బెల్లంపల్లి ఏరియా జీఎం డి.రవి ప్రసాద్ హైదరాబాద్ కార్పొరేట్ మార్కెటింగ్ జీఎంగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అడిషనల్ జీఎం ఎం శ్రీనివాస్ శ్రీ రాంపూర్ ఏరియా అడిషనల్ జీఎంను బెల్లంపల్లి ఏరియాకు బదిలీ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పేద ప్రజల వైద్య ఖర్చుల కోసం ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా కేంద్రానికి చెందిన పలువురికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండాలన్నారు. సీఎంఆర్ఎఫ్ నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేసి వారికి భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పులి దాడిలో ఆవు మృతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పులి దాడిలో ఆవు మృతి చెందిన సంఘటన వట్టివాగు ప్రాజెక్టు కాలనీ పతంలో చోటుచేసుకుంది. సోమవారం గోవిందపూర్ పరిసర ప్రాంతాల్లో పులి అడుగులను గుర్తించిన అధికారులు అంకుసాపూర్ వైపు తిరిగి వెళ్ళిందని భావించినప్పటికీ అది పెద్దవాగు నుండి ఎర్రగుట్టవైపు వెళ్ళినట్లు తెలుస్తోంది. ఆవుపై దాడి చేసిందన్న విషయం తెలియగానే ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ సింగ్ సర్దార్, రెబ్బెన ఇన్‌చార్జి రేంజ్ అధికారి శ్రీధరాచారి, ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్, సిబ్బంది, అనిమల్ ట్రాకర్లతో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి అక్కడ కెమెరాలు అమర్చినట్లు తెలిసింది. పులి దాడిలో మృతి చెందిన ఆవు యజమాని డోంగర్ గూడకు చెందిన కొట్నాక నాందేవ్‌కు రూ.5000 తక్షణ సాయం కింద అందజేసినట్లు బాధితులు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలో కనిపించిన పులి తిరిగి అంకుసాపూర్ వైపు వెళ్లినట్లు భావించినప్పటికీ ఆవు మృతి చెందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే సరిహద్దు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు రాత్రిపూట ఆయా ప్రాంతాల్లో తిరగకూడదని సూచించారు.

## ప్రసూతి కోసం పాట్లు.. బండరాళ్ల మధ్య నడక



నవతెలంగాణ-కెరమెరి

తొమ్మిది నెలల గర్భిణీ ప్రసూతి కోసం ప్రభుత్వ ఆస్పత్రిలో చేరడానికి మంగళవారం నానా కష్టాలు పడాల్సి వచ్చింది. ఈ సంఘటన మండలంలోని పర్సువాడకు చెందిన రాథోడ్ కల్పన 9 నెలల గర్భిణీ కాగా ఆస్పత్రిలో చేరడానికి ఇలా బండరాళ్ల మధ్య నడిచి గుట్టలు దిగాల్సి వచ్చింది. సదరు గర్భిణీ రెండో కాన్పుకు ఎలాగోలా కెరమెరికి చేరుకొంది. ఆస్పత్రిలో చేరిన కొద్దిసమయానికే మగ శిశువుకు జన్మనిచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మున్సిపాలిటీ సిబ్బందికి ఇతర మునిసిపాలిటీలలో చెల్లిస్తున్నట్లు కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలని మున్సిపాలిటీ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో రాష్ట్ర మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీకి నాయకులతో కలిసి వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి రెండో తేదీన ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా అవతరించిదన్నారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను అప్పటినుండి కేటగిరీల విభజించాలన్నారు. కార్మికుల వేతనాలను నిర్ణయించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇతర మున్సిపాలిటీలో ఇస్తున్న వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పిడుగు సుధాకర్, సీహెచ్ శంకర్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## న్యాయం చేయండి

నవతెలంగాణ-కెరమెరి

మండల కేంద్రంలోని సుల్తాన్ గూడకు చెందిన షేక్ జైనుద్దీన్ వృద్ధిడి భార్య పేరును ఉన్న సాగు భూమిని తెలియకుండా తన ఇద్దరు కుమారులు వారి పేరిట పట్టా చేసుకున్నారని జైనుద్దీన్ ఆరోపించారు. తన భార్య అహ్మద్‌బీ మూడేండ్ల క్రితం మరణించింది. ఆమె పేరు మీద సర్వే నెంబర్ 74/ఏ/లో 1.15 ఎకరాలు, 74/ఏ/3 ఎకరాలు 1.15 .74/బి ఎకరాలు 1.15 ఎకరాలు 74/బీ/3 ఎకరాలు 1.1520.75/ 1.06 ఎకరాలు 75/ఏ/బీ 1.06 ఎకరాలు మొత్తం 7.330 ఎకరాలు సాగు భూమిని తన ఇద్దరు కుమారులు షేక్ రియజోద్దీన్, షేక్ కుతుబొద్దిన్ తనకు తెలియకుండా పట్టా చేసుకున్నారన్నారు. తనకు మరో కుమారునికి తెలియకుండా పట్టాచేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా పట్టా చేసుకున్న తన కుమారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

# షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్



నవతెలంగాణ-నస్పూర్

షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సంచాలకులు జి.సునీల్ కుమార్ బాబు, రీసర్చ్ అధికారి డి.వరప్రసాద్, కలెక్టర్ కుమార్ దీపక్, రాష్ట్ర ఎస్.సి, కమీషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, అదనపు కలెక్టం సబావత్ మోతిలాల్‌తో కలిసి షెడ్యూల్డ్ కులముల సంక్షేమం, మైనార్టీ, ఆబ్కారీ-మధ్యనిషేధ, పోలీసు, రెవెన్యూ, ఎస్‌సీ కార్పొరేషన్, గిరిజన సంక్షేమం, బ్యాంకు, విద్యుత్ శాఖలతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు 25 శాతం జనాభా ఉన్నారని, విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ 23 వసతి గృహాల్లో 2078 మందికి వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 648 ఆశా వర్కర్లు పని చేస్తున్నారని, గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని, కుష్టు, క్షయ వ్యాధుల నియంత్రణపై దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. షెడ్యూల్డ్ కులముల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బ్యాంక్ లింకేజీ ద్వారా రుణ సదుపాయం కల్పించి ఆర్థిక చేయూత అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని షెడ్యూల్డ్ కులాల ప్రజలు ఆర్థిక లబ్ది పొందేలా అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంలో భాగంగా జిల్లాలో 30 యూనిట్లు కేటాయించగా ఇందులో 12 యూనిట్లు ఎస్సీలకు మంజూరు చేయడం జరిగిందని, బ్యాంకుల ద్వారా ముద్ర, పంట రుణాలు, కుటీర పరిశ్రమలకు రుణాలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో దాదాపు 10 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలలో 3 వేల 149 మంది షెడ్యూల్డ్ కులములకు చెందిన వారు ఉన్నారని, వారికి రుణ సదుపాయం కల్పించి ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.

## కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీరాంపూర్ విద్యార్థులు



నవతెలంగాణ-నస్పూర్

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీరాంపూర్‌కు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. కరీంనగర్ పట్టణంలో రాజశ్రీ కన్వెక్షన్ ఆడిటోరియంలో గౌరు నారాయణరెడ్డి స్మారకార్థ గౌరు రాజిరెడ్డి, జాతీయస్థాయి కరాటే అసోసియేషన ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శ్రీరాంపూర్ పట్టణానికి చెందిన 10 ఏళ్లలోపు విద్యార్థులు బంగారు వెండి కాంస్య పతకం సాధించారు. కరాటే మాస్టర్స్ భూమయ్య, మాస్టర్ అండ్ ఇన్స్ట్రక్టర్ వేముల శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో సన్ బుడకన్ అండ్ చోట ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు స్పారింగ్ విభాగంలో ప్రతిభ కనభర్చి బెన్హార్ బంగారు, కటాస్ విభాగంలో ప్రతిభ కనబరిచిన వేముల మనస్విని కాంస్య, మల్ల రిషి చరణ్ కాంస్య, ఓనపాకల శ్రీ చైత్ర కాంస్య పథకం, చండారి శ్రీనివాసిత బంగారు, కన్నూరి యశ్వంత్ కుమార్ వెండి, మల్ల జస్వంత్ కాంస్య, కొండపర్తి సాయి హర్షనిత కాంస్య, హామిక వర్షిణి బంగారు, ఇతిహాస కాంస్య పతకాలు సాధించారు. విద్యార్థులను పలువురు అభినందించారు.

## ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కవ్వాల గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా నాసాని రమేష్ చందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన శైలజ ఆదిలాబాద్ జిల్లాలోని మామిడిగూడ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు బదిలీపై వెళ్లిపోయారు. ఈ సందర్భంగా నాసాని రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మంచి భోజనం అందిస్తామన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామన్నారు.

## కేరళ వరద బాధితులకు విరాళాలు అందజేసిన గుడిసెవాసులు



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ మండలం బావురావుపేట్ శివారు గుడిసెవాసులు కేరళ వాయినడ్ వరద బాధితులకు తమవంతుగా రూ.1,210 విరాళాలు సేకరించారు. బాధితుల సహార్థం సేకరించిన విరాళాలు మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శులు సామాల ఉమారాణి, సిడం సమ్మక్క, రాతిపల్లి నగేష్, నాయకులు రేణుక, యామిని, భూదేవి, సహన, శ్రీనివాస్, లక్ష్మి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా మానాలి

● డిప్యూటీ రేంజర్ హేమలత



నవతెలంగాణ-జన్నారం

ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా మానుకోవాలని మండలంలోని కవ్వాల్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి.హేమలత అన్నారు. స్వచ్ఛదం-పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కవ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పన్నారు. ప్లాస్టిక్ కవర్లకు, ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా గన్ని బ్యాగులను వాడాలని ఆమె చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులు దూరమవుతాయన్నారు. పరిసరాల్లో మొక్కలు ఎక్కువ పెంచుకుంటే ఆక్సిజన్ లభిస్తుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు పెంచాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని ఆమె సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు పరిశుభ్రంగా ఉంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాస్, రాయికుంట, లోత్రౌ అటవీ అధికార్లు దుర్గం రాజేశ్వర్, అమృతరావు పాల్గొన్నారు.

## 'ఆటంకాలు ఎదురైనా విద్యాభ్యాసం ఆపొద్దు'



నవతెలంగాణ-జైపూర్

ఎలాంటి ఆటంకాలు ఎదురైనా సరే విద్యాభ్యాసం ఆపొద్దని కాంగ్రెస్ కార్యదర్శి బోండ్ల రాజు అన్నారు. షెట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వం ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం వాటర్ ప్యూరీఫైయర్ అందజేశారు. విద్యార్థులు తాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న ఆయన తన స్నేహితుడు ప్రశాంత్‌రెడ్డి సహకారంతో రూ.50 వేల విలువ గల వాటర్ ప్యూరీఫైయర్లు సమకూర్చారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సంధర్భంగా విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పిల్లల భవిష్యత్ దృష్టితో వారి విద్యాభ్యాసానికి ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా తల్లితండ్రులు జాగ్రత్తపడాలని కోరారు. విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి తన స్నేహితుని సహకారంతో వాటర్ ప్యూరీఫైయర్ అందజేసిన బోండ్ల రాజును పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిశీలన



నవతెలంగాణ-హాజీపూర్

మండలంలోని పలు గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఏర్పాటు చేసిన ఐదు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంగళవారం విద్యుత్ అధికారులు పరిశీలించారు. మండలంలోని పెద్దంపేట, కర్ణమామిడి, హాజీపూర్, గుడిపేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను క్వాలిటీ కంట్రోల్ ఏడీఈ జి.మనోహర్‌రెడ్డి, మంచిర్యాల ఏడీఈ నూక రాజశేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు, రైతులతో మాట్లాడుతూ, వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ అంతరాయం జరిగినప్పుడు విద్యుత్ సిబ్బందితో మాత్రమే సరి చేయించుకోవాలని సూచించారు. వీరి వెంట హాజీపూర్ ఏఈ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-జైపూర్

జైపూర్ మండలం షెట్‌పల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన రేవెల్లి శ్రీకాంత్(34) తీవ్రంగా గాయపడ్డట్లు స్థానిక ఎస్సై శ్రీధర్ తెలిపారు. టేకుమట్ల నుండి షెట్‌పల్లికి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా శ్రీకాంత్ ఆగివున్న ట్రాక్టర్ వెనుక ఢీకొట్టి పడిపోవడంతో తలకు తీవ్రంగా గాయమైనట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

## లక్షెట్టిపేటలో వీధి కుక్కల స్వైర విహారం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో కుక్కలు గుంపులు గుంపులుగా ఉంటూ స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు భయంతో ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-రెబ్బెన

మండలంలోని ఎడవెల్లి గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో గుడుంబా నిర్మూలనలో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎడవల్లి గ్రామానికి చెందిన కమ్మరి చందు ఐదు లీటర్ల గుడుంబా తరలిస్తూ పట్టుబడగా గుడుంబా స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# స్వచ్ఛదనం-పచ్చదనంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజార్షిషా

నవతెలంగాణ-సిరికొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. మంగళవారం మండలంలోని పొన్న గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆగ్రామాన్ని సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామంలోని నీటి ట్యాంక్ వద్ద ఉన్న పరిసరాలను, నీటి నాణ్యత పరీక్షలను, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఓ ఇంటిలోని మిషన్ భగీరథ నీటి నాణ్యతను క్లోరో స్కోప్ ద్వారా పరిశీలించి, సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈని నీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని సూచించారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమలు దరి చేరకుండా ఉండాలంటే నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిని, చెడిపోయిన రొడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ ఫనిందర్, ఇన్‌చార్జి ఎంపీడీఓ రవీందర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ జైపాల్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విలాస్ పాల్గొన్నారు.


సిరికొండ



నిర్మల్

**నిర్మల్ :** స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సోమవార్ పేట్ బాలికల ఉన్నత పాఠశాల నుంచి నాయిడివాడ, గాంధీ చౌక్ వీధుల గుండా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛదనం, పచ్చదనం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మార్గమధ్యలో ప్రజలు, వివిధ వ్యాపారస్తులతో మాట్లాడుతూ 120 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని సూచించారు. తమ చుట్టూ పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలలో డంపింగ్ యార్డ్ తరలించాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల కలిగే నష్టాలను వ్యాపారస్తులకు అదనపు కలెక్టర్ వివరించారు. అనంతరం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అదనపు కలెక్టర్ ప్రధానం చేశారు. కార్యక్రమాలలో డీఈఓ రవీందర్‌రెడ్డి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈఓ శంకర్, ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, సయ్యద్ షిరాజ్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఉట్నూర్ :** ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని మాజీ సర్పంచ్ హరినాయక్ అన్నారు. మంగళవారం గ్రామంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఓపెన్ బావుల్లో బ్లీచింగ్ పౌడర్ నీళ్లలో కలిపి క్లొరినేషన్ చేశారు. అనంతరం ఖాళీ స్థలాల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, వీఓ లీడర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**బేల :** వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం ప్రిన్సిపాల్ భగవాండ్లు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోక రూపేందర్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**నార్నూర్ :** నాటిన ప్రతి మొక్కను రక్షించాలని ఎంపీడీఓ జవహర్‌లాల్ అన్నారు. మంగళవారం మండలంలోని జామడ గ్రామపంచాయతీ పరిధిలోని హస్నాపూర్ ఎక్స్‌రోడ్డుకు ఇరువైపులా ఆయా శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని అన్నారు. అదేవిధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎపీఓ జాదవ్ సురేష్, ఎపీఎం రమేష్, ఈసీ సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు రాథోడ్ మోతీలాల్, గోపాల్, కార్యదర్శి కొల శేఖర్, సీసీ కిషన్, మెట్, కూలీలు ఉన్నారు.

**లోకేశ్వరం :** మండలంలోని రాజుర గ్రామంలో పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. అనంతరం ఐకేపీ సంఘ భవనం, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రాంగణంలో ఐకేపీ మహిళలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రేగుంట రాజేశ్వర్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే ఆధారమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ మహిళ అధ్యక్షురాలు సరస్వతి, సీఏలు మధురాణి, దివ్య, అన్నపూర్ణ, హెచ్ఐఓ రవీందర్, హెచ్ఎస్ నరేష్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, మురళీ, మనోహర్‌రెడ్డి, విజయ్ కుమార్, చంద్రశేఖర్, అర్చన, శంకర్‌సింగ్, రవి, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్ లలిత, పద్మ, శోభ, ఏఎన్ఎం గోదావరి, ఆశా కార్యకర్తలు సవిత, శ్రీలత, మమత పాల్గొన్నారు.

**ఆదిలాబాద్‌టౌన్ :** ప్రజలకు వర్షకాలంలో స్వచ్ఛమైన తాగునీరు అందించేలా స్వచ్ఛదనం పచ్చదనంలో వాటర్ ట్యాంక్‌లను పరిశుభ్రం చేయిస్తున్నామని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు డైట్ మైదానంలోని వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. మున్సిపల్ కార్మికులు శుభ్రం చేయగా కమిషన్ ఖమర్ అహ్మద్‌తో కలిసి చైర్మెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ మున్సిపల్ తరపున 15 రోజులకు ఒక సారి వాటర్‌ట్యాంక్‌లను శుభ్రం చేయిస్తున్నామన్నారు. వర్షకాలం కావడంతో వర్షపు నీరు చేరుతుందన్నారు. గత ప్రభుత్వ హయంలో ఇంకుడు గుంత ఏర్పాటు చేస్తేనే ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతం కొనసాగుతుందని, ఇంకుడు గుంతల కారణంగా గ్రౌండ్ వాటర్ పెరుగుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదానం కార్యక్రమంలో రెండో రోజు పట్టణంలోని ఈఎల్ఎస్ఆర్‌లను క్లినింగ్ చేయిస్తున్నామన్నారు. పట్టణ పరిధిలో 59 ట్యాంకులున్నాయని, ప్రస్తుతం 20 క్లినింగ్ చేస్తున్నామని తెలిపారు. మిగిలిన వాటిని కూడా శుభ్రం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పవన్ నాయక్, ప్రకాష్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

**శుద్ధజలంపై అవగాహన..**

పట్టణంలోని శాంతినగర్‌లో స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్, మిషన్ భగీరథ డీఈఈ రేవయ్య ఆధ్వర్యంలో శుద్ధజలంపై అవగాహన కల్పించారు. నీటిలో క్లోరినేషన్ ఎంత ఉందో అప్పటికప్పుడే పరీక్షించి, కాలనీవాసులకు వివరించారు. వర్షకాలంలో నీటిని వేడి చేసి చల్లర్చిన తరువాతనే తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అజయ్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.


లోకేశ్వరం


నార్నూర్


ఉట్నూర్

## వయనాడ్ వరద బాధితులకు విరాళం



నవతెలంగాణ-బోథ్

మండలములోని సొనాల గ్రామంలోని వివేకానంద పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి విరాళాలను సేకరించారు. రెండు రోజులుగా వ్యాపారస్తుల వద్ద సేకరించిన మొత్తం రూ.7921 కేరళ వయనాడ్ వరద బాధితులకు సహాయనిదికి పంపించినట్లు ప్రధానోపాధ్యాయుడు కృష్ణ చైతన్య తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-నేరడిగొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డీఎంహెచ్ఓ మనోహర్ పరిశీలించారు. ఆస్పత్రిలో కారికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మాట్లాడుతూ ఎడతరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న సందర్భంగా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందులో భాగంగానే ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలోని ప్రతి రోజు వైద్య శిబిరం నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ప్రథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యుడు డా.సద్దాం, ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది ఉన్నారు.



## రాష్ట్ర ఏర్పాటుకు సుష్మా స్వరాజ్ కీలకపాత్ర

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సుష్మా స్వరాజ్ పాత్ర ఎంతో కీలకమైనదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం సుష్మా స్వరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. తెలంగాణ ఉధ్యమ సమయంలో విద్యార్థులు ఆత్మబలిదానాలు చేయొదని తెలంగాణ రాష్ట్రం సాధించే బాధ్యత నాది అని మాట ఇచ్చిన మహనీయురాలని కొనియాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతపై గళమెత్తిన ధీరవనిత అని అన్నారు. తెలంగాణ యువత భవిష్యత్తు అంతా తెలంగాణ ఏర్పడిన తర్వాతనే సాధ్యమవుతుందని ఆనాడు సుష్మస్వరాజ్ పార్లమెంట్లో మాట్లాడారని గుర్తు చేశారు. సుష్మా స్వరాజ్ భౌతికంగా లేనప్పటికీ ఆమె తెలంగాణ కోసం చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని పేర్కొన్నారు. అందుకే ఆమె తెలంగాణ చిన్నమ్మగా పేరు పొందారన్నారు. సుష్మా స్వరాజ్ విగ్రహాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్ మటోలియ, శ్రీనివాస్, సంతోష్, ఆకుల ప్రవీణ్, ముకుంద్, సాయి, రాహుల్, ఆత్రం సాయి పాల్గొన్నారు.